# ఎటువంటివారు?

అబ్బాయి మామల్లు ఎటువంటివారు

నిలువుబొట్టుల నియ్యోగివారు

అంచుపంచెలవారు అంగీలవారు

పట్టుపంచెలవారు పాగాలవారు

చెవిచెవికి చేరడేసి పోగుల్లవారు

పెసరకాయలవంటి మీసాలవారు

కందికాయల వంటి పెదిమెల్లవారు

వారు మా అబ్బాయి మేనమామల్లు